www.vastavam.in

వాస్తవం.ఇన్

డిజిటల్ పత్రిక

ఎడిటర్: దండుగుల శ్రీనివాస్

News you can trust

| గురువారం | 12-06-2025 |

అంతా నాదే క్రెడిట్ అప్పుడు..!

అంతా కేబినెట్ నిర్ణయమే ఇప్పుడు..! నేనూ ఓ సగం ఇంజినీర్‌నే అప్పుడు..!

ఇంజినీర్ల సూచన మేరకేనని ఇప్పుడు..!! స్వరం మార్చిన కేసీఆర్..

విచారణలో ప్రశ్నలకు లౌక్యంగా జవాబులు..

వాస్తవం ప్రతినిధి - హైదరాబాద్:

కేసీఆర్ ఏదనుకుంటే అదే జరగాలి. మంత్రుల మాటలకు, వారి సలహాలకు విలువ లేదు. అసలు వారు మాట్లాడేంత సీన్ లేదు. ఇక కేబినెట్ సమావేశం జరిగితే అంతా కేసీఆర్ చెప్పింది విని రాసుకుని రావాలె. అంతే. అప్పుడు కాళేశ్వరం కూడా అంతే. పలు వేదికల్లో ఆయనే చెప్పాడు. నేను కూడా సగం ఇంజినీర్‌నయ్యా.. కాళేశ్వరం అందుకే మార్పు చేసి కడుతున్నా... అన్నాడు. ఇప్పుడు విచారణలో స్వరం మార్చాడు. ప్రశ్నలకు లౌక్యంగా సమాధానాలిచ్చాడు. అంతా కేబినెట్ నిర్ణయం ప్రకారమే జరిగిందన్నాడు. ఇంజినీర్ల సూచనలు, నిపుణుల అభిప్రాయాలు అంటూ చెప్పుకొచ్చాడు. అప్పుడు సగం ఇంజినీర్ ఈయనే.. ఈయన చెప్పినట్టే వాళ్లంతా విన్నారు. విరే వాళ్లు చెప్పింది సారు వినలే. కానీ ఇలా జరుగుతుందని కూడా అనుకోలే. కాళేశ్వరం క్రెడిట్ మొత్తం తానే కొట్టేద్దానుకుంటే ఆ పిల్లర్ల కుంగుబాటు కథను అడ్డం తిప్పేశాయి. అందుకే ఇప్పుడు ఇలా యూటర్న్ ఆన్సర్లు ఇవ్వాల్సి వచ్చింది.

ఓసీలకు ఉత్తమ శాఖలు..!

బీసీలకు ఉత్తుత్తి శాఖలు..!!



ఇంకా హెూం సీఎం దగ్గరే... కీలక శాఖలు కూడా..!

వివేక్‌కు కూడా అప్రాధన్యత శాఖనే కేటాయించిన సీఎం..!

విద్యా, హెూం, మున్సిపల్ శాఖలను ఎవ్వరికీ ఇవ్వని రేవంత్..

మరో విస్తరణలో ముగ్గురి కోసమా..! అసలు విస్తరణ ఉంటుందా...?

శాఖల కేటాయింపులపై సోషల్ మీడియాలో చర్చ, రచ్చ...

చెప్పేదొకటి. చేసేదొకటి. అంతే మరి రాజకీయాలంటే. బీసీలకు పెద్దపీట. మేం బీసీలకు ఎక్కువ సీట్లిస్తాం.. కుల గణన చేసి బీసీలకు న్యాయం చేయబోతున్నాం. బీసీ రిజర్వేషన్లు ఓ చారిత్రక ఘట్టం.. ఇలాంటి మాటలు గత సర్కార్‌లో కన్నా ఇప్పుడే బాగా వినిపించాయి. కానీ కనిపించడం లేదు. ముందే రెడ్ల కాంగ్రెస్‌గా ముద్ర. దీన్ని పోగొట్టుకునేందుకు తంటాలు పడి .. మరో మూడు మంత్రి పదవులు ఖాళీగానే ఉంచి.. ఆశిస్తున్న రెడ్లకు బుజ్జగింపులు చేసినా.. మంత్రులకు కేటాయించిన శాఖల్లో మాత్రం తీవ్ర అసంతృప్తి ఉంది బీసీల్లో. ఓసీలకు ఉత్తమ శాఖలిచ్చి.. మాకు ఉత్తిత్తి శాఖలిస్తారా..? అనే చర్చ సోషల్ మీడియాలో జరుగుతుంది. నిన్న సీఎం కొత్త మంత్రులకు శాఖలు కేటాయించాడు. అందరూ అనుకున్నట్టు.. మంత్రుల శాఖల్లో ప్రక్షాళన ఉంటుందనుకున్నారు. హెూం మంత్రి పదవి భట్టికి ఇచ్చి, ఆర్థిక శాఖ ఉత్తమ్‌కు ఇస్తారనుకున్నారు. కానీ అవేమీ జరగలేదు. పాత వారి జోలికి పోలేదు. సీఎం దగ్గర ఖాళీగా ఉడి ఉన్న శాఖలనే ఈ ముగ్గురికీ కేటాయించాడు. హెూం ఉత్తమ్‌కు ఇవ్వకపోతే వివేక్ ఇస్తారేమోనని కూడా ప్రచారం జరిగింది.

(దండుగుల శ్రీనివాస్)

వివేక్‌కు అప్రాధాన్యమైన కార్మిక సంక్షేమం, మైనింగ్ ఇచ్చి చేతులు దులుపుకున్నాడు సీఎం. అసలు వివేక్‌కు మంత్రి పదవే వద్దని సీఎం అడ్డుపడ్డాడనే వార్తల నేపథ్యంలో.. ఆయనకు కేటాయించిన ప్రయార్టీ లేని శాఖలను చూస్తే ఇద్దరి మధ్య ఉన్న గ్యాప్ నిజమేననిపిస్తోంది. ఇక ఓసీలకు మీకు ఇలా మాకు అలానా అనే చర్చ మొదలైంది. ఆ మూడు శాఖలు సీఎం వద్ద ఉంచుకుని.. ప్రయార్టీలేనివే బీసీలకు ఇచ్చారని గుర్రుగా ఉన్నారు కొందరు. అయితే ఇంకో బీసీకి మంత్రి పదవి ఇవ్వాలని పీసీసీ చీఫ్ కోరిన నేపథ్యంలో మిగిలిన ముగ్గురిలో ఒకరికి మంత్రి వస్తుందా..? వస్తే ఆది శ్రీనివాస్‌కే అయి ఉండాలి. లేదా బీర్ల అయిలయ్య. వీరిలో ఒకరికి ఈ మిగిలిన మూడు కీలక శాఖల్లో ఒకటి దక్కుతుందా..? సరే, అది అయినప్పుడు చూద్దాం.

ఇప్పుడు అసలు విషయానికొద్దాం..

బీసీ మంత్రులు ముగ్గురు. అందులో పొన్నం ప్రభాకర్‌కు బీసీ,రవాణా, కొండా సురేఖకు దేవాదాయ, అటవీ, ఇప్పుడు కొత్త బీసీ మంత్రి శ్రీహరికి స్పోర్ట్స్, యూత్.. పశుసంవర్థక శాఖ అంతే. మరి ఓసీలకు సీఎం వద్ద హెూం, మున్సిపల్, విద్య, ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఇరిగేషన్, సివిల్ సప్లై, పొంగులేటికి రెవెన్యూ, మీడియా, కోమటిరెడ్డికి రోడ్లు, భవనాలు, సినిమా, శ్రీధర్ బాబుకు పరిశ్రమలు, ఐటీ, తుమ్మలకు వ్యవసాయం, జూపల్లికి ఎక్సైజ్, టూరిజం.... ఇలా ఉన్నాయి శాఖలు. అంటే మా బీసీలకు బడుగులు, బస్సులు, గుడులు, చెట్లు, బర్లు, గొర్లు, చేపలా....! ఇగో ఇప్పుడు నడుస్తున్న డిస్కషన్ ఇదే.

తెలంగాణ ఇస్తే పార్టీని విలీనం చేస్తానన్నావ్..!

సోనియాను అవమానించినవ్... జాగీరులా రాష్ట్రాన్ని వాడుకున్నావ్..

కాంగ్రెస్ లేకుంటే తెలంగాణ లేదు

తెలంగాణ లేకుంటే కెసిఆర్ కుటుంబమే లేదు

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఘాటు విమర్శలు

వాస్తవం - హైదరాబాద్:

అసలు కాంగ్రెస్ పార్టీ లేకపోతే కెసిఆర్ ఫ్యామిలీకి పుట్టుగతులు కూడా లేవని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాను అవమానించడమే గాకుండా రాష్ట్రాన్ని సొంత జాగీరులాగా వాడుకున్నారని మండిపడ్డారు. బుధవారం ఆయన విరీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆంకాంక్షను నెరవేరుస్తూ ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. అసలు బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్‌ను ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే నాడు కాంగ్రెస్‌లో బిఆర్ఎస్‌ను విలీనం చేస్తామని చెప్పి దొంగ ప్రకటనలు చేశారని ఆయన ఆరోపించారు. లిక్కర్ స్కాంలో కవిత, ఫార్ములా ఈ రేసు కేసులో కెటిఆర్, కాళేశ్వరం ఉచ్చులో చిక్కుకొని కెసిఆర్ కొట్టుమిట్టాడుతున్నాని ఆయన ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటు-ంబం పూర్తిగా అవినీతిమయం అయ్యిందని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ గురించి ఇష్టమొచ్చినట్లు-గా మాట్లాడితే ప్రజలు అంత ఆలోచన లేకుండా లేరని సరైన సమయంలో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెబుతారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హెచ్చరించారు.

రాజకీయాలకు మంగ్లీ బలి..!

మంగ్లీ తదితరులపై పోలీస్ కేసు

ఒకరు గంజాయి సేవించినట్లు గుర్తింపు

పార్టీకి పిలిస్తే వెళ్ళానని చెప్పిన నటి దివి

వాస్తవం, హైదరాబాద్:

రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, ఈర్లపల్లి గ్రామ శివారులో ఉన్న త్రిపుర రిసార్ట్‌లో గాయని మంగ్లీ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎస్ఓటి పోలీసులు, చేవెళ్ల పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతి లేకుండా పార్టీ ఏర్పాటు చేయడంతో పాటు పలవురు మద్యం సేవించినట్లు-గుర్తించారు. మంగ్లీ పుట్టినరోజు వేడుకల్లో ఆమె కుటుంబ సభ్యులు, సన్నిహితులు 22 మంది పాల్గొన్నట్లు పోలీసులు చెబుతున్నారు. వీరిలో 10 మంది అనుమానితులకు పరీక్షలు నిర్వహించగా ఒకరు గంజాయి సేవించినట్లు తేలిందని తెలిపారు. ఈ సందర్భంగా మంగ్లీతోపాటు ఆమె మేనేజర్ దున్నె మేఘరాజ్, అతని స్నేహితుడు దామోదర్‌రెడ్డి (గంజాయి సేవించిన వ్యక్తి), రిసార్ట్ అసిస్టెంట్ మేనేజర్ శివరామకృష్ణపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఈ పార్టీలో 6 ఖాళీ మద్యం సీసాలతో పాటు 4 ఫుల్ బాటిళ్ల మద్యం లభ్యమయ్యాయని తెలిపారు. ఈ పార్టీకి ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేదని, విదేశీ మద్యం బాటిళ్లు తీసుకొచ్చారన్న ప్రచారంలో నిజం లేదని పోలీసులు స్పష్టం చేశారు. గంజాయి సేవించిన వ్యక్తి దామోదర్

కూడా ఈ పార్టీలో తీసుకోలేదని, అంతకుముందు గంజాయి తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ పార్టీలో సౌండ్ అండ్ పొల్యూషన్, ఎక్సైజ్ పర్మిషన్, ఈవెంట్ పర్మిషన్ లేవని పోలీసులు తెలిపారు. కానీ అక్కడ విదేశీ మద్యమే లేదని, గంజాయి తాగింది ఎక్కడో అయితే ఇక్కడ తాగినట్టు ప్రచారం చేయడం కరెక్టు కాదని మంగ్లీ ఓవీడియో రిలీజ్ చేసింది. ఇది పక్క రాజకీయ కోణంలో జరిగిన దాడిగానే చూస్తున్నారంతా. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి జరుపుకున్న ఆ వేడుకలో గంజాయి, డ్రగ్స్ వాడే చాన్స్ లేదని మంగ్లీ వెల్లడిస్తోంది. తనకు నిజంగానే పర్మిషన్ తీసుకోవాలని అవగాహన లేదని చెప్పుకొచ్చింది.

గాడి తప్పితే లాఠీ తీస్తం.. డ్రగ్స్ తీసుకుంటే తోలు తీస్తం..!

- **చట్టాలను ధిక్కరిస్తే చర్యలు తప్పవు**
- **పోలీస్ శాఖ ఘాటు హెచ్చరిక**

సింగర్ మంగ్లీ పుట్టినరోజు వేడుకల్లో విదేశీ మద్యం, గంజాయి లభ్యమైన విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని ఓ రిసార్టులో జరుగుతున్న మంగ్లీ బర్త్‌డే పార్టీపై రాత్రి 2 గంటల సమయంలో చేవెళ్ల పోలీసులు దాడి చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీ, పార్టీ నిర్వాహకుడు, రిసార్ట్ నిర్వాహకుడు, గంజాయి పాజిటివ్‌గా తేలిన ఓ వ్యక్తిపై కేసులు నమోదు చేశారు. తాజాగా దీనిపై తెలంగాణ పోలీస్ తమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ పెట్టింది. చట్టాలను ధిక్కరించి ఎలా పడితే అలా వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేసింది.

అసమానతలూ ఉంటాయ్... నక్సలిజమూ ఉంటుంది..!

న్యూఢిల్లీ- వాస్తవం:

తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. తెలంగాణకు అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సవిరీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏవిరీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు.